ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## మిషన్ 'దివ్యాస్త్ర' సక్సెస్
ఒకేసారి చైనా మొత్తాన్ని స్ట్రైక్ చేయొచ్చు!
2లో..

సంపుటి: 1 | సంచిక: 337 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 12 మార్చి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## ప్రతి నియోజకవర్గానికి
# ఇందిరమ్మ ఇళ్లు

### తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం

**పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు**

**డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి**

**ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం**

**ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 11 (ప్రభాత ఉదయం): తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక ప్రతి దళిత గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు

..మిగతా 2లో






# అమల్లోకి సీఏఏ

### మోదీ సర్కార్ మరో సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 11 (ప్రభాత ఉదయం): నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. బీజేపీ కోర్ మేనిఫేస్టోలో ఒకటైన పౌరసత్వ సవరణ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. అయితే గత లోక్‌సభ ఎన్నికల ముందే ఈ చట్టానికి పార్లమెంట్ ఆమోదం కల్పించగా.. తీవ్ర నిరసనలతో ఈ చట్టం అమలును కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఇక ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల ముందు సీఏఏను ఎట్టకేలకు అమలు చేస్తున్నట్లు కేంద్రం తెలిపింది. దేశంలో మరికొన్ని రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న వేళ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంలోనే పార్లమెంటు ఆమోదం పొందినా.. ఇంకా అమల్లోకి రాని పౌరసత్వ సవరణ చట్టానికి సంబంధించి తాజాగా కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. నేటి నుంచే భారత దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి వస్తుందని కేంద్రం ఈ సందర్భంగా వెల్లడించింది. 2019 డిసెంబర్ 11 వ తేదీన ఈ పౌరసత్వ సవరణ చట్టం పార్లమెంట్ ఆమోదం పొందింది. దీనికి సంబంధించి

..మిగతా 2లో



### యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి
# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తొలిపూజలో సతీసమేతంగా పాల్గొన్న సీఎం..**

**స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ**


**సీఎం హోదాలో తొలిసారి పర్యటన**

యాదాద్రి, మార్చి 11 (ప్రభాత ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. సీఎం హోదాలో తొలిసారి యాదగిరిగుట్టకు వచ్చిన ఆయన.. సోమవారం నారసింహుడి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో సతీమణి గీతారెడ్డితో కలసి తొలిపూజలో పాల్గొన్నారు. తొలుత తూర్పు త్రితల రాజగోపురం వద్ద సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు అర్చకులు పూర్ణకుంభంతో

..మిగతా 2లో

# నెలవంక దర్శనం

### ముస్లింలకు సీఎం శుభాకాంక్షలు



హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం): నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని, పెద్ద ఎత్తున పేదలకు జకాత్, ఫిత్రా పేరుతో దానధర్మాలు చేస్తారని గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని గుర్తుచేశారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని

..మిగతా 2లో



# పెను విషాదం

### పెళ్లి బస్సుపై తెగిపడ్డ హైటెన్షన్ కరెంట్ వైర్

ఘాజీపుర్, మార్చి 11 (ప్రభాత ఉదయం): ఉత్తర్‌ప్రదేశ్‌లో సోమవారం (మార్చి 11) ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గాజీపుర్ జిల్లాలో పెళ్లి బృందంతో వెళ్తున్న బస్సుపై హైటెన్షన్ కరెంట్ వైరు ఒక్కసారిగా తెగి పడింది. దీంతో బస్సుకు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో బస్సులో ఉన్న పెళ్లి బృందంలో పలువురు సజీవ దహనమైనట్లు అధికారులు వెల్లడించారు. మరికొందరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అసలేం జరిగిందంటే.. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లాలో బస్సుపై హైటెన్షన్ వైరు తెగిపడింది. దీంతో బస్సుకు మంటలు అంటుకుని పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. బస్సులో మొత్తం 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారంతా పెళ్లికి వచ్చిన అతిథులు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటల్లో బస్సు పూర్తిగా దగ్ధమైంది. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటివరకు ఆరుగురి మృతదేహాలను వెలికి తీశారు. తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్న పలువురిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కరీంనగర్ వేదికగా
# కదనభేరి బహిరంగ సభ

### కదనరంగంలోకి కేసీఆర్ : వినోద్ కుమార్

హైదరాబాద్, మార్చి 11(ప్రభాత ఉదయం) కరీంనగర్ వేదికగా జరగబోయే బీఆర్ఎస్ కదనభేరికి భారీగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 12న సాయంత్రం 4 గంటల సమయంలో ఎస్ఆర్ఆర్ మైదానం నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. కదనభేరి బహిరంగ సభ వేదిక నుంచి

..మిగతా 2లో



## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన
# మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 11(ప్రభాత ఉదయం) రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ప్రజలు సంతోషంగా జీవించేలా చూడాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపవాస దీక్షల వల్ల శాంతి, సామరస్య భావనలు వెల్లివిరుస్తాయని అభిప్రాయపడ్డారు. కాగా, నేటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమయింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసింది. దేశ వ్యాప్తంగా రేపు ఉదయం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్న తరుణంలో అన్ని మసీదుల వద్ద ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. మసీదులను ఇప్పటికే రంగులు వేయడమే కాకుండా విద్యుత్తు దీప కాంతులతో అలంకరించారు.



ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని వారికి సొంత ఇల్లు వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.



### వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి..

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్‌రూం ఇల్లు ముద్దు.. కోడకు కోడలు పండగ రోజు బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు గొర్రె మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక కిరాయి కట్టలేక గుడిసెలోనో వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచి, ఎంపీటీసీ జడ్పీటీసీ రెండు సార్లు ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్‌ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలు అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని కోటీశ్వరులకు ఇవ్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నంచేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని ఆయన మంచి మంచి డ్రెస్‌లు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీనాయకులు ఓట్లు వేయించుకోవచ్చని అక్కడ తాము ఓట్లు అడగమని అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని తెలిపారు. కానీ పెట్టుబడి దక్కక లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం తుపాకీ తూటాలు పేల్చి రైతులను బలి తీసుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా 15 పైసలైనా వేయలేదని ఆయన విమర్శించారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు.

### 92 రోజుల్లోనే....

తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్‌ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని తెలిపారు. అధికారంలోకి రాగానే దానిని అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు...

### భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు..

కాంగ్రెస్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్‌కు ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదని కేసీఆర్ మాయమాటలకు లొంగలేదని అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే వెంకట్రావు మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య కోరారని రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని సీఎం తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు.

### భద్రాచలంలో ముఖ్యమంత్రి పూజలు...

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, సీతక్క, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ 'దివ్యాస్త్ర' సక్సెస్

న్యూఢిల్లీ, మార్చి 11 (ప్రభాత ఉదయం): మిషన్ 'దివ్యాస్త్ర'పై కీలక ప్రకటన చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. దేశీయంగా అభివృద్ధి చేసిన అగ్ని-5 మిసైల్ మొదటి ఫ్లైట్ టెస్ట్ విజయవంతమైందని ప్రకటించారు. ఈ క్షిపణిలో.. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటెబుల్ రీ-ఎంట్రీ వెహికల్ (ఎంఐఆర్‌వీ) టెక్నాలజీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు.. డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. "డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలను చూస్తే గర్వంగా ఉంది. దేశీయంగా అభివృద్ధి చేసిన అగ్ని-5 మిసైల్ తొలి టెస్ట్ ఫ్లైట్, మిషన్ దివ్యాస్త్ర సక్సెస్ అయ్యింది, " అని మోదీ తెలిపారు. ఈ మిషన్ దివ్యాస్త్ర.. అతిపెద్ద అడ్వాన్స్‌డ్ వెపన్స్ సిస్టమ్ అని తెలుస్తోంది. దేశ భౌగోళిక స్థితిగతులను మార్చేసే సత్తా దీనికి ఉన్నట్టు సమాచారం. ఎంఐఆర్‌వీ టెక్నాలజీతో.. ఒక్కటే మిసైల్‌ని ఉపయోగించి మల్టిపుల్ వార్ హెడ్స్‌ని, వివిధ ప్రాంతాల్లో మోహరించవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ అగ్ని-5 మిసైల్ సిస్టెమ్‌లో ఇండీజీనియస్ ఏవియోనిక్స్ సిస్టెమ్స్ ఉంటాయి. హై ఎక్యురసీ సెన్సార్ ప్యాకేజ్‌లు కూడా ఉంటాయి. ఫలితంగా.. రీ-ఎంట్రీ వెహికిల్స్.. అత్యంత అక్యురసీతో టార్గెట్స్‌ని హిట్ చేస్తాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారత దేశ టెక్నాలజీ శక్తికి.. ఈ మిషన్ దివ్యాస్త్ర ఉదాహరణగా నిలువనుంది. అగ్ని-5 రేంజ్ 5000 కి.మీలు. భారత దేశ సుదీర్ఘ భద్రతా అవసరాలను దృష్టిలో పెట్టుకుని దీనిని రూపొందించారు. చైనా ఉత్తర భాగంతో సహా మొత్తం ఆసియా, యూరోప్‌లోని కొన్ని ప్రాంతాలు.. ఈ మిసైల్ స్ట్రైకింగ్ రేంజ్ అని తెలుస్తోంది! దేశ భద్రతకు ఇటీవలి కాలంలో ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఇందులో భాగంగా.. బాలిస్టిక్ మిసైళ్లను అడ్డుకునేందుకు ప్రత్యేక సిస్టెమ్‌లను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసి, టెస్ట్ చేస్తున్నారు శాస్త్రవేత్తలు.

# అమల్లోకి సీఏఏ

మొదటి పేజీ తరువాయి...

అప్పటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కూడా సంతకం చేశారు. అయితే ఈ పౌరసత్వ సవరణ చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో నిబంధనలు, విధివిధానాలు మాత్రం ఇప్పటివరకు కేంద్రం రూపొందించలేదు. తాజాగా ఈ సీఏఏను అమల్లోకి తీసుకువస్తున్నట్లు ప్రకటన చేయడం సంచలనంగా మారింది. 2014 కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతర పౌరులకు భారత పౌరసత్వం కల్పించడం కోసమే ఈ పౌరసత్వ సవరణ చట్టం ప్రధాన ఉద్దేశం. ఎవరైతే హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనుల, బౌద్దులు, పార్శీలు.. 2014 కంటే ముందు భారత్‌కు వలస వచ్చిన వారికి మన దేశ పౌరసత్వం కల్పించనున్నారు.

# భారీ మొసలి లభ్యం




గద్వాల,మార్చి11(ప్రభాత ఉదయం) ధరూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామ శివారులో గల వ్యవసాయ పొలంలో భారీ మొసలిని సోమవారం గ్రామస్తులు గుర్తించారు. ర్యాలంపాడు రిజర్వాయర్ లో నీళ్లు అడుగంటడంతో రిజర్వాయర్ నుంచి గ్రామ శివారులో గల రంగారెడ్డి అనే రైతు వ్యవసాయ పొలంలో ముండ్ల పొదలలో మొసలి ప్రత్యక్షమైంది. స్థానికులు చూసి భయాందోళనకు గురై వెంటనే డీఎఫ్‌వో అధికారులకు సమాచారం అందించారు. వారు మొసలిని బంధించి జూరాల ప్రాజెక్టులో విడిచిపెట్టారు. మొసలి బరువు 130 కిలోల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# నేడు డాక్టర్ జి చిన్నారెడ్డికి సన్మానం



బుద్వేల్, మార్చి11(ప్రభాత ఉదయం): తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న ఉదయం 9:30 గంటలకు రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ( ఐఐ ఆర్ ఆర్ ) లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా నియమితులైన డాక్టర్ జి చిన్నారెడ్డికి సన్మానం చేయనున్నట్లు అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కృపాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారన్నారు.

# ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ గౌడ్



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆవుల

కూకట్‌పల్లి,మార్చి11 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజునగర్ లోగల ప్రాథమిక పాఠశాల పాత భవనం శిథిలావస్థ లో ఉన్నందున అదేస్థలంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి చొరవతో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వార సరికొత్త హంగులతో రెండంతస్తుల నూతన ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్న నేపథ్యంలో సోమవారం బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సైట్ ఇంజనీర్ వంశీ తో కలిసి జరుగుతున్న భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్,స్వామీ గౌడ్ స్థానికులు చిల్కా సాగర్, ఒడ్డెయ్యా, చంద్రయ్య, బాలరాజ్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వేదికగా కదనభేరి బహిరంగ సభ

మొదటి పేజీ తరువాయి...

వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లే.. గత పదేండ్లలో కేంద్రంపై పోరాటం చేసి తెలంగాణ హక్కులను సాధించుకున్నాం. ఇది తెలంగాణ ప్రజలకు తెలుసు. ఢిల్లీలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ ఉంది. మరి బీఆర్‌ఎస్ ఎంపీలు ఎందుకు అని కొందరు ప్రశ్నిస్తున్నారు. వారికి ధీటుగా సమాధానం కేసీఆర్ చెప్తారు. ఎందుకంటే గులాబీ జెండా ఎంపీలు పార్లమెంట్‌లో తమ గళాన్ని విప్పి ఎన్నో సాధించుకున్నారు. ఇప్పుడు మరింత అవశ్యకత ఉన్నది. తెలంగాణ స్పృహ, సోయి ఉండాల్సిన ఎంపీలు ఢిల్లీలో ఉండాల్సిన అవసరం ఉందని వినోద్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటింది. మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగి.. మూడు నెలలు గడుస్తున్నా.. ఇంకా పనులు మొదలు పెట్టలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా గెలిచి ఉంటే, కేసీఆర్ సీఎం అయి ఉంటే.. మేడిగడ్డలో కుంగిన పిల్లర్ల వద్ద పనులు మొదలు పెట్టి.. పూర్తి చేసేవారు. మిడ్ మానేరు, ఎల్‌ఎండీ నింపుకుని పంట పొలాలకు నీళ్లు ఇచ్చేవాళ్లం. తెలంగాణ గుండెతోని ఆలోచిస్తేనే తెలంగాణ సమస్యలు అర్థమవుతాయి. ప్రజలకు ఏది అత్యవసరం అనేది ఆలోచించాలి. పంట పొలాలు ఎడిపోతుంటే రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొంతమంది రైతులు ఎండిపోతున్న పంటకు నిప్పు పెడుతున్నారని తెలిసింది. ఏడుపు వస్తున్నది. ఎందుకు ఈ తెలంగాణకు గోస. కేసీఆర్ ఉంటే అడ్డు పడైనా నీళ్లు తీసుకోచ్చేవారని రైతులు అంటున్నారని వినోద్ కుమార్ తెలిపారు. వంద రోజుల పరిపాలనలో సాగునీరు ఇవ్వలేకపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుబంధు రైతుకు అవసరం ఉన్నప్పుడు ఇవ్వాలి. మరి రైతులకు రైతుబంధు పంపిణీలో, నీళ్ల పంపకాల్లో ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాలపై రేపు కేసీఆర్ బహిరంగ సభలో ప్రస్తావిస్తారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి.. తెలంగాణ గొంతు వినిపించాలి. రేపటి సభకు సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, వేములవాడ, చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

# యాదాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


మొదటి పేజీ తరువాయి...

స్వాగతం పలికారు. దీపజ్యోతి వద్ద సీఎం జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీస్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. సీఎం వెంట పూజల్లో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్, వేముల వీరేశం, మందుల సామెలు తదితరులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు వచ్చిన సీఎం.. 12 గంటలకు భద్రాచలం వెళ్లారు. యాదగిరిగుట్టకు వచ్చిన సీఎం రేవంత్‌ను ప్రధానాలయ దివ్య విమాన గోపురానికి స్వర్ణ తాపడం పనులు పూర్తి చేయించాలని ఆలయ ఈవో రామకృష్ణారావు కోరారు. కొంత బంగారంతో ధ్వజస్తంభం బంగారు తాపడం చేయించామని తెలిపారు. యాదగిరిగుట్ట ఆలయంలో బ్రహ్మోత్సవాలు సోమవారం పంచరాత్ర ఆగమం ప్రకారం ప్రారంభమయ్యాయి. తొలిరోజున ఉదయం నిత్యారాధనల అనంతరం శ్రీవిష్వక్సేన ఆరాధనతో ఉత్సవాలను మొదలుపెట్టారు. స్వస్తి వచనం, రక్షాబంధన కార్యక్రమాలు, పారాయణలు నిర్వహించారు.

# నెలవంక దర్శనం

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. ముస్లింలు అత్యంత పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసం మంగళవారం నుంచి ప్రారంభమవుతోంది. సోమవారం నెలవంక కనిపించడంతో మంగళవారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు మంగళవారం నుంచి చేపట్టవచ్చని ముస్లిం మత పెద్దలు ప్రకటించారు. లక్నో,ఆగ్రా, కోల్ కతాలో నెలపొడుపు సాయంత్రం 6.52 నిమిషాలకు కనిపించడంతో పవిత్ర రంజాన్ మాసం మంగళవారం నుంచి మొదలవుతుంది.



ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు

# ప్రతి అర్హులైన పేదవాడికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, మార్చి11(ప్రభాత ఉదయం) అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మదనాపురం మండల కేంద్రంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ కు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరారు. మదనాపురం మండలం మదనపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ టి సి నాగన్న యాదవ్ , వి. సురేందర్, 11వ వార్డ్ సభ్యులు రామచందర్ , బాలరాజు, మాజీ వార్డ్ సభ్యులు గోపాల్, వడ్డే శాంతన్న, వడ్డే పాపన్న, జి. వెంకటేష్ , తిరుమలయ్య పల్లి, గోపాన్ పేట్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ వాటిలో చేరిన టిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా జియంఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు (ఉచిత బస్, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా) అమలు చేసిందని, గత నెల 27 వ తేదీన మరో రెండు గ్యారంటీలు (200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాలను) నెరవేర్చిందని ఇవే కాకా పేద, మధ్య తరగతి ప్రజల కళ సొంతింటి నిర్మాణంలో భాగంగా మరో (అయిదవ) గ్యారెంటీ పథకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి భద్రాది శ్రీ. రాముల వారి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారని తెలిపారు, త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలియజేశారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్దిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తామని జిఎంఆర్ తెలియజేశారు, అసెంబ్లీలో ఎన్నికల్లో ఆదరించినట్లే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.

# 16, 18, 19 తేదీల్లో మోదీ ఎన్నికల ప్రచారం!

## జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరిలో బహిరంగ సభలు



హైదరాబాద్, మార్చి11(ప్రభాత ఉదయం) ఈ నెల 16, 18, 19 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలోని వివిధ చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు బీజేపీ వర్గాల సమాచారం. ఈ నెల 15 నుంచి 19 దాకా దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మోదీ సమయం కేటాయించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ మూడు తేదీల్లో మూడుచోట్ల పార్టీపరంగా ఏర్పాటు చేయనున్న బహిరంగసభల్లో ఆయన ప్రసంగిస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. మోదీ పర్యటన సందర్భంగా జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరిలలో సభల నిర్వహణకు రాష్ట్ర పార్టీ సన్నాహాలు ప్రారంభిస్తున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటనకు సంబంధించిన వివరాలను సోమవారం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు చింతల రామచంద్రారెడ్డి, డా.ఎస్.ప్రకాశ్‌రెడ్డి తెలియజేశారు. ఒక్కో చోట నిర్వహించే బహిరంగసభలో రెండు, మూడు లోక్‌సభ నియోజకవర్గాలు కవర్ అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జగిత్యాల సభలో నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ స్థానాలు, నాగర్‌కర్నూల్ బహిరంగసభలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ, మల్కాజిగిరి సభలో భువనగిరి, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలు కవరయ్యేలా కార్యక్రమాన్ని పార్టీ నాయకులు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

# ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి


డోనర్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో మహిళలు


కార్యక్రమంలో పాల్గొన్న మహిళ స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు

## ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి

### మహిళా స్వయం సహాయక బృందాలకు 200 డ్రోన్లను అందజేసిన కేంద్ర ప్రభుత్వం

### భారత ప్రభుత్వం,కోరమాండల్ ఇంటర్నేషనల్ లు రైతులకు ప్రోత్సహం

### నమో డ్రోన్ దీదీ' పథకం ద్వారా డ్రోన్లు పంపిణీ

శంషాబాద్, మార్చి11(ప్రభాత ఉదయం) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు లాభదాయకంగా పంటలు పండించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలోని మాణిక్యమ్మగూడలో నమో డ్రోన్ దీదీ' పథకం ద్వారా డ్రోన్లను మహిళా స్వయం సహాయక సంఘాల కు పంపిణీ చేశారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేస్తూ భారతదేశం అంతటా మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసే దిశగా ప్రధాన మంత్రి ప్రారంభించిన 'నమో డ్రోన్ దీదీ' పథకానికి ఈ కార్యక్రమం మద్దతు ఇస్తుంది.భారతదేశంలో సుప్రసిద్ధ అగ్రి సొల్యూషన్స్ ప్రదాత అయిన కోరమాండల్ ఇంటర్నేషనల్,"నమో డ్రోన్ దీదీ" పథకం ద్వారా దేశ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే భారత ప్రభుత్వ మిషన్ లో భాగమైనట్లు వెల్లడించింది.వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి స్వయం సహాయక బృందాల (ఎలెచి) కు చెందిన మహిళలకు 200 డ్రోన్లను పంపిణీ చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్లోని గుంటూరుతో సహా దేశంలోని 11 ప్రాంతాలలో రసాయనాలు,ఎరువుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరమాండల్ ఇంటర్నేషనల్ అందించిన 200 డ్రోన్లతో సహా 1,000 డ్రోన్లను వివిధ ఎస్ హెచ్ఎల సభ్యులకు వర్చ్యువల్ గా అందజేశారు.కోరమాండల్ సరఫరా చేసిన డ్రోన్లను ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని మహిళా ఎస్ హెచ్చి సభ్యులు ఉపయోగిస్తారు.ఈ డ్రోన్లను ఆపరేట్ చేయడానికి కంపెనీ స్థానిక మహిళా పైలట్లకు శిక్షణ కూడ ఇచ్చింది.అంతేకాకుండా కోరమాండల్ ఇంటర్నేషనల్ డెలివరీ చేసిన డ్రోన్లను కంపెనీ అనుబంధ సంస్థ,దేశంలోని ప్రముఖ డ్రోన్ తయారీదారు.దక్ష అన్మాన్డ్ సిస్టమ్స్ తయారు చేసింది.ఈ డ్రోన్లు రైతుల విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించిన విస్తృత శ్రేణి అత్యాధునిక పరిష్కారాలను కలిగి ఉంటాయి.యాంటీ-కొల్యూషన్ సెన్సార్లు, సురక్షితమైన ల్యాండింగ్ కోసం ఆర్ టిఎల్ ఫీచర్ వంటి అంతర్నిర్మిత భద్రతా ఫీచర్లను కలిగి ఉంటాయి.ఒక రోజుకు 30 ఎకరాల వరకు కవర్ చేయగల అధిక నాణ్యత గల నాజిల్ ను కలిగి ఉంటాయి."నమో డ్రోన్ దీదీ" పథకం గ్రామీణ మహిళలకు డ్రోన్ పైలట్లుగా శిక్షణ ఇవ్వడం,స్థానిక వ్యవసాయ సరఫరా చైన్ యొక్క సమగ్ర వాటాదారులుగా చేయడం ద్వారా వారికి సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ పథకంలో భాగంగా,పంట పర్యవేక్షణ,ఎరువులు చల్లడం,పంట రక్షణ రసాయనాల కోసం వ్యవసాయ డ్రోన్లతో 15,000 మంది మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక సంఘాలకు సహాయం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఫ్యూచర్ పాజిటివ్ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అరుణ్ అళగప్పన్ ఈ సాధికార ప్రయత్నానికి సహకరించడం గురించి మాట్లాడుతూ...వ్యవసాయం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నందున,అగ్రి సొల్యూషన్స్ ప్రొవైడర్గా కోరమాండల్ ఇంటర్నేషనల్,వ్యవసాయ పద్ధతులను ఆధునికీకరించడం ప్రాముఖ్యతను గుర్తిస్తుంది.స్థిరమైన ఆహార ఉత్పత్తి , ఆర్థిక వృద్ధిని నిర్ధారిస్తుంది.ఎసైచిల ఉపయోగం కోసం కోరమాండల్ డెలివరీ చేసిన 200 డ్రోన్లను కంపెనీ అనుబంధ సంస్థ దక్ష సరఫరా చేసింది.డ్రోన్లను సరఫరా చేయడంతో పాటు,రైతులు తమ వద్ద ఉన్న సాంకేతిక పరిజ్ఞానం పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేలా వారికి సమగ్ర శిక్షణ,సాంకేతిక మద్దతు అందించబడుతుంది.ప్రభుత్వ లక్ష్యానికి మద్దతుగా, కోరమాండల్ వ్యవసాయ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం భారతీయ వ్యవసాయ క్షేత్రాల కోసం వ్యవసాయ ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా రైతుల శ్రేయస్సుకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ మాధబ్, సహాయ ఉపాధ్యక్షులు పి భాస్కర్ రెడ్డి, డాక్టర్ బినయ్ , ముఖ్య వ్యవసాయ శాస్త్రవేత్తలు డి ఓ ఎఫ్ జాయింట్ డైరెక్టర్ శ్యామ్ సుందర్ అగర్వాల్, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ ఏం చంద్రయ్య గౌడ్,ఎంపీటీసీ అనిత లత పాటు సుమారు 1500 మంది మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ను సన్మానిస్తున్న సత్యనారాయణ

## చేవెళ్లలో కాశయం జెండా ఎగరడం ఖాయం

### బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్

రాజేంద్రనగర్, మార్చి11(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ స్థానం బిజెపి గెలుచుకొని కాసేయం జెండా ఎగరడం ఖాయమని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరిగిన సామాజిక సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ గత 10 ఏళ్లలో చేపట్టిన దేశ ప్రగతి, పేద ప్రజల సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీని గెలిపించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో ఏమాత్రం అనుమానం లేదని భారీ మెజార్టీతో బిజెపి గెలుస్తుందన్నారు. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ని ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు డి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు షాబాద్ విజయకుమార్, మూల శ్రీనివాస్ గౌడ్, సులిగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


నరసింహను సన్మానిస్తున్న పొదుపు సంఘం ప్రతినిధులు

## సామాజికవేత్తలకు ఘనంగా సన్మానం

రాజేంద్రనగర్, మార్చి 11 (ప్రభాత ఉదయం): గుర్రం జాషువా జాతీయస్థాయి సేవా రత్న పురస్కారం అందుకున్న విశ్రాంత డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్, శివరాంపల్లి అంబేద్కర్ పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నరసింహను పొదుపు సంఘం సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. అలాగే శివరాంపల్లి గ్రామ అభివృద్ధికి చేస్తున్న పొదుపు సంఘం కార్యదర్శి పి.జీవన్ దాస్, రచయిత నటుడు డాక్టర్ వేము వందనం , విశ్రాంత పోలీస్ ఉద్యోగి దాసరి రమేష్, పొదుపు సంఘం పాలకవర్గ సభ్యుడు గద్దల విజయ్ కుమార్ లను పొదుపు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో నాగని సురేష్, యాదయ్య, సరళ, సంధ్యారాణి, మనోహర్, ప్రమోద్ కుమార్, వెంకటేష్, అశోక్, ఆనంద్ కుమార్, గిరి, కరుణాకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న నాబార్డ్ మహ రాష్ట్ర ప్రాంతీయ కార్యాలయం సీజీఎం రష్మి ఎ దరద్

## ఎఫ్‌పీఓల బలోపేతం ద్వారా రైతులకు మేలు

బుద్వేల్, మార్చి11(ప్రభాత ఉదయం) : వ్యవసాయ పట్టభద్రులకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా రైతు ఉత్పత్తి కేంద్రాల (ఎఫ్ పీ ఓ) ను బలోపేతం చేయడం ద్వారా రైతులు ఎంతో మేలు పొందుతారని నాబార్డ్ మహారాష్ట్ర ప్రాంతీయ కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ రష్మీ ఎ దరద్ అన్నారు. వ్యవసాయ పట్టభద్రులకు 50 రోజులపాటు రాజేంద్రనగర్ లోని నార్మ్ లో రైతు ఉత్పత్తి దారుల సంస్థలను బలోపేతం చేయడానికి నార్మ్ ఎ - ఐడియా టెక్నాలజీ ఇంక్యుబేటర్ ద్వారా అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ( ఏబీఎం డీపీ) ని ప్రవేశ పెట్టడం సంతోషకరమైన విషయం అన్నారు . వ్యవసాయ డిగ్రీలు పూర్తి చేసిన పట్టబద్ధులకు శిక్షణ ఇచ్చి ఎఫ్ పి ఓ ల ను బలోపేతం చేసి తద్వార రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి ఎఫ్ఈఓ ల కృషి అభినందనీయం అన్నారు. ఎఫ్ పీ ఓ ల ద్వారా రైతులకు మేలు చేయడానికి నార్మ్ ఎ- ఐడియా ఆధ్వర్యంలో వ్యవసాయ పట్టభద్రులకు శిక్షణ ఇచ్చి వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నార్మ్ ఎ ఐడియా సిఈఓ డాక్టర్ సెంథిల్ వినాయగమ్ మాట్లాడుతూ, ఇటీవల రెండు బ్యాచ్ ల ద్వారా 62 మంది యువ బీఎస్సీ పట్టబద్ధులకు శిక్షణ ఇచ్చి తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎఫ్ పీ ఓ ల బలోపేతానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో నార్మ్, నాబార్డ్ అదికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ రావు


మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఉద్యోగులు

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మహిళా దినోత్సవం

బుద్వేల్, మార్చి11(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఉద్యోగులు నృత్య నాటికలు, ఏకపాత్రాభినయాలు ప్రదర్శించారు. ఈ వార్షిక సంవత్సరంలో పదవీ విరమణ చేయబోతున్న మహిళా అధికారులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ మాట్లాడుతూ మహిళలు పాలనా దక్షిత కలిగి ఉంటారని, సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోదనేతర మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ఏక పాత్రాభినయం..



పాటలు పాడుతూ....


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకట రమణ

## వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ప్రారంభమైన విద్యార్థుల అంతర్ కళాశాలల సాంస్కృతిగా మరియు సాహిత్య పోటీలు

బుద్వేల్, మార్చి11(ప్రభాత ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల సాంస్కృతిక మరియు సాహిత్య పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ ఈ పోటీలను లాంచనంగా ప్రారంభించారు. కళాశాల అసోసియేట్ డీన్, పాలకమండలి సభ్యులు డాక్టర్ సి. నరేంద్రరెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతిభను, సృజనాత్మకతను కనపరిచేందుకు ఇది చక్కని వేదిక అని సంస్కృతి మరియు వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని భవిష్యత్తులో ఈ విద్యార్థుల్లో ఎంతోమంది కళాకారులుగా ఎదిగే అవకాశం ఉంది అని అన్నారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ , పాలకమండలి సభ్యులు డాక్టర్ సీమ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడం వలన సహకారం, సమన్వయం మరియు నెట్ వర్కింగ్ వంటివి అలవాటు పరుచుకుంటారని సంస్కృతిని సంరక్షించుకునే బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఏ పోటీలోనైనా గెలుపొటములు సహజమని పోటీస్ఫూర్తితో పాల్గొనాలని తెలియజేస్తూ చక్కని ప్రతిభను కనబరిచిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ బి. విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభను, నైపుణ్యతను ప్రదర్శించడానికి, సామాజిక ప్రవర్తనను అలవాటు చేసుకోవడానికి ఇది చక్కని వేదికని తెలియజేశారు. యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ త్రివేణి ఈ మూడు రోజుల పాటు జరిగే పోటీల గురించి వివరించారు. ఈ పోటీలు ఈనెల 13వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. 11 కళాశాలల నుండి 205 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారు. ఆఫీసర్ ఇన్చార్జ్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వి. రవీందర్ నాయక్ వందన సమర్పణ చేశారు.

## నేడు డాక్టర్ సీరస్ పునావాల్లా సెంటర్ ఫర్ ఇన్ఫెక్షయస్ డిసీసెస్ అండ్ పాండమిక్ ప్రిఫర్డ్ నెస్ నిర్మాణానికి శంకుస్థాపన

బుద్వేల్, మార్చి11(ప్రభాత ఉదయం) : ఈనెల 12న ఉదయం 10 గంటలకు హిమాయత్ సాగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ( ఐఐపీహెచ్) ఆవరణలో డాక్టర్ సీరస్ పూనా వాలా సెంటర్ ఫర్ ఇన్ఫెక్షయస్ డిసీసెస్ అండ్ పాండమిక్ ప్రిఫర్డ్ నెస్ నిర్మాణానికి భూమి పూజ చేయ నున్నట్లు సంస్థ చైర్మన్ శ్రీనివాస సి రాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ మధుబాల , చీఫ్ మెంటర్ ప్రొఫెసర్ కె శ్రీనాథ్ రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి తో పాటు వైద్య శాఖకు చెందిన పలువులు ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఆటో డ్రైవర్ అరెస్ట్

బుద్వేల్, మార్చి11(ప్రభాత ఉదయం) : ఎండు గంజాయిని విక్రయిస్తున్న ఆటో డ్రైవర్ ను రాజేంద్రనగర్ జోన్ ఎస్వోటీ పోలీసులు ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. సులేమాన్ నగర్ డివిజన్ ఎంఎం పహడి బాసిత్ బాబా నగర్ కు చెందిన మహమ్మద్ షకీల్( 34) ఆర్డర్ డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. అతను ఆటోలో తిరుగుతూ ఎండు గంజాయిని విక్రయిస్తున్నట్లు ఎస్వోటీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో రాజేంద్రనగర్ ఎస్ ఓ టీ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి నేతృత్వంలో టీం సభ్యులు ఆదివారం సాయంత్రం పీడీపీ నుంచి చింతల్ మెట్ వెళ్లే మార్గంలో డీ మార్ట్ సర్వీస్ రోడ్డులో తనిఖీలు చేయగా ఆటోలో 210 గ్రాముల ఎండు గంజాయితో మహమ్మద్ షకీల్ పట్టుబడ్డాడు. అతను నుంచి ఎండు గంజాయి తో పాటు బజాజ్ ఆటో , ఒక స్మార్ట్ ఫోన్, ఒక కీప్యాడ్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు.





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బండారి అనిల్ కుమార్.. ప్రమాదానికి కారణమైన టాస్కర్ వాహనం

## గోవాకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి నలుగురికి గాయాలు

బుద్వేల్, మార్చి11(ప్రభాత ఉదయం) : గోవా వెళ్తూ హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కారు ను ఆపి మూత్ర విసర్జన కు వెళ్లి వస్తున్న యువకున్ని వెనుకల నుంచి వేగంగా వచ్చిన టస్కర్ లీలాండ్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ యువకుడు అక్కడికక్కడే మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి . బోర బండ మోతి నగర్ కు చెందిన ఐదుగురు స్నేహితులు కలిసి గోవా వెళ్దామని టీఎస్ 07 ఎఫ్.కె 0149 కారు లో ఆదివారం రాత్రి బయలుదేరారు. హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు రాగానే కారులో శబ్దం వస్తుందని ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ పక్కన కారు ను ఆపారు. కారులో ఉన్న బండారి తిరుపాల్ కుమారుడు బండారు అనిల్ కుమార్( 27) మూత్ర విసర్జనకు కారు దిగాడు. గచ్చిబౌలి వైపు నుంచి వేగంగా వస్తున్న హెచ్ ఆర్ 38 డబ్ల్యు 3316 నెంబర్ టస్కర్ లీలాండ్ లారీ హిమాయత్ సాగర్ వద్ద విసర్జనకు దిగిన అనిల్ కుమార్ ను ఢీకొనగా ఆయన అక్కడికక్కడే మరణించాడు. ఆ తర్వాత రోడ్డు పక్కన కారు ను ఆపి పరిశీలిస్తున్న వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేష్ యాదవ్ (28) కాలు విరిగింది . బి నాగరాజు (30), కిరణ్ కుమార్ (28),బి పాండు 27 అనే యువకులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బండారి అనిల్ కుమార్ మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అనిల్ కుమార్ సోదరుడు బండారి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగ్‌రావుతో ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారిగా రగడంపల్లి శ్రావణ్‌లు

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా పచ్చ నర్సింగ్‌రావు

బుద్వేల్, మార్చి11(ప్రభాత ఉదయం) : బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షులుగా రాజేంద్రనగర్ అంబేద్కర్ నగర్ కు చెందిన పచ్చ నర్సింగ్ రావు నియమితులైనారు. ఆదివారం సాయంత్రం ఉప్పర్ పల్లి లో సమావేశమైన దళిత నాయకులు , జయంతి ఉత్సవాల కమిటీ మాజీ కార్యవర్గ సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు . ఈ కమిటీ ఆధ్వర్యంలో 2024 సంవత్సరంలో రాజేంద్రనగర్ సర్కిల్ లో భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా పచ్చ నర్సింగ్ రావు , ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కాడి సూర్యం, కోశాధికారిగా రడగడం పల్లి శ్రావణ్ లు నియమితులైనారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని వేయనున్నట్లు తెలిపారు . ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు, ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఈ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు వనం నరసింహ మాదిగ , పోతురాజు యాదయ్య మాదిగ, జయంతి ఉత్సవాల కమిటీ మాజీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పలుగు చెరువు మహేష్ , బీటీ శ్రీనివాస్, పి జీవన్ దాస్, అనుముల జాన్ పాల్, పంబాల రాజు, డాక్టర్ కోరని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం

# నియోజకవర్గం అభివృద్దే ప్రధాన లక్ష్యం

## వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్


సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, మార్చి 11 (ప్రభాత ఉదయం) ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని, చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని , ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, మీతో నడుస్తామని శేరి లింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ వసూలు నర్సింహ రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 300 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు స్థానిక నాయకులు పల్లపు సురేందర్, శేఖర్ రెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, విశ్వనాథ, అఫ్జల్, గోపాల్ కృష్ణా, సత్యం నారాయణ, సూర్య, గౌస్, భాస్కర్, రాజు,వెంకటేశ్వర్లు,శ్రీను, సతీష్,స్వామి, నాగరాజు, చంద్రశేఖర్,నర్సింహ,కన్నయ్య,విష్ణు,శబనూర్,పొత్తురాజు,సతి బాబు, ఏడుకొండలు, బాలాజీ,హరి కృష్ణ,రమణ చారి,చిన్న రావు,దిలీప్ రెడ్డి,రామ చందర్,విరేశ్,మల్లేష్,రాములు నాయక్,సల్మాన్ ఖాన్, రాము,రాజు,రామకృష్ణ,పండు,గోవింద్,మహేష్,యెల్లస్వామి,అన్వర్,ఆఅజనేయులు,గోపి,దస్తగిరి,ఉమర్,హనుమంతు,వెంకటేష్,అబ్దుల్ ఖదీర్, శేఖర్, హలీం, రాకేష్,అనిల్, ఘంగాధర్, బోగప్ప,ఆకాష్, కార్తిక్,హుస్సేన్,మల్లికార్జున్,రమేష్,భీమా,సంతోష్,మహమ్మద్,చరణ్, అశోక్,బిమేష్,లింగయ్య,శ్రీను నాయక్,హేమాన్,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు..


విద్యార్థులకు ప్యాడులు, పెన్నులు అందజేసిన దాతలతో ప్రధానోపాధ్యాయులు ఎం శేఖర్

# పేద విద్యార్థులను స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించాలి: హెడ్ మాస్టర్ ఎం శేఖర్

కొత్తకోట, మార్చి11(ప్రభాత ఉదయం) ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, విద్య అవసరాలు కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించాలని పామా పురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శేఖర్ కోరారు. సోమవారం అప్పరాల,పామాపురం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు తెలంగాణ ఉ్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యం గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు ప్యాడ్లు పిల్లలు అందజేశారు.మండలం లోనీ అప్పరాల(24),పామపురం(25)గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకి పరీక్ష రాసేందుకు తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ సొంత ఖర్చులతో ప్యాడ్లు,పెన్నులు అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపద్యాయులు,గోపాల్, ఎం శేఖర్,ఆకుల వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, యువకులు రాజమౌళి,అశోక్, నరేష్,రవి, మైబు,రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజా సమస్యలపై బస్తీల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నా

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### గాంధీ నగర్ లో పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి,మార్చి11 (ప్రభాత ఉదయం) ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్ లో డ్రైనేజీ, రోడ్లు మొదలగు సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకునిరాగా కార్పొరేటర్ గాంధీ నగర్ లో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీలో ఇప్పటికే డ్రైనేజీ లైన్ సాంక్షన్ అయ్యిదని కాబట్టి ఇంకో రెండు లేదా మూడు రోజులలో నిర్మాణ పనులు మొదలుపెడతారని అన్నారు. అలాగే సీసీ రోడ్లు కూడా త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వారు మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. విద్యుత్ వైర్ల సమస్య మరియు కాలనీలో కొన్ని చోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదని కాలనీ వారు కార్పొరేటర్ తో తెలుపగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, గాంధీ నగర్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సదానంద్ గౌడ్, మల్లేష్, మహేష్, మధులెడ్డి, రమాదేవి, ప్రకాష్, శంకర్, కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ పత్రం సమర్పిస్తున్న మన్నే జీవన్ రెడ్డి

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం: డాక్టర్ జి చిన్నారెడ్డి

మహబూబ్ నగర్, మార్చి11(ప్రభాత ఉదయం) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. సోమవారం ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాతో కలిసి మన్నే జీవన్ రెడ్డి నామినేషన్ పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ప్రగతి పతన ముందుకు వెళ్లడంతో పాటు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం. శ్రీనివాస్ రెడ్డి , మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. ఒబెదుల్లా కొత్వాల్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ వినోద్ , మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ. ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యేలు అరికే పూడి గాంధీ ,కృష్ణారావు

# ఆడపడుచులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ

### 266 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి, మార్చి 11 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి మండలానికి సంబంధించి 266 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ సోమవారం కూకట్ పల్లి ఎంఆర్ఓ కార్యాలయం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డ పెళ్ళికి దేశంలో ఎక్కడా ప్రవేశపెట్టనటువంటి పథకాన్ని మానవతా దృక్పథంతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ఇప్పటికే నియోజకవర్గంలో 18 వేల మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసామని తెలిపారు. అదేవిధంగా చెక్కులు అందించే సమయంలో వారికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఆడబిడ్డని గౌరవించి చెక్కులు అందించారు. నేడు ప్రభుత్వ సూచన మేరకు ఎమ్మార్వో కార్యాలయం నందు నిర్వహించాల్సి వచ్చిందని, మంచి పని చేసినప్పుడు ఎవరినైనా అభినందించాల్సిన అవసరం ఉంటుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ. 1లక్ష 116 తో సహ తులం బంగారం కూడా అందిస్తే సంతోషిస్తామని అన్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ... తామెప్పుడూ ప్రజల పక్షాన్నే ఉంటామని ప్రజల కోసం మంచి చేసే ఏ ప్రభుత్వాన్ని అయినా సమర్థిస్తామని, సంక్షేమమే ధ్యేయం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబురావు, ఎమ్మార్వో స్వామి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కార్మికుల శ్రేయస్సే రేవంత్ రెడ్డి ఆశయం

## మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి,మార్చి11 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు 21 శాతం పీఆర్సీని, 4శాతం డీఏ ను ప్రకటించడంతో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ కూకట్ పల్లి ఆర్టీసీ డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్టీసీ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ అభ్యర్థి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,. ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, మహిళ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

# గ్రామ పంచాయతీ బోరు మోటార్ నీళ్లు పక్కదారి

గద్వాల,మార్చి11(ప్రభాత ఉదయం) త్రాగడానికి నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పంచాయతీ మోటర్ లోని నీళ్లను పంట పొలాలకు నీటిని వాడుతున్నారు అని ఇర్కిచేడు గ్రామ ప్రజలు తెలిపారు. కేటిదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామం లో ప్రజలు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ శివారులో గల గ్రామ పంచాయతీ బోరు మోటార్ నీళ్లను గ్రామ పంచాయతీ ట్యాంకర్ ల ద్వారా పంట పొలాలకు తరలిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఎండకాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక పాలన అధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామపంచాయతీ బోర్ మోటార్ నీళ్లను దుర్వినయోగం చేస్తున్న దృష్టి సారించకపోవడం విచారకమన్నారు. తాగడానికి నీళ్ళు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఇతర పంట పొలాలకు నీళ్లు తరలించుట ఎంతవరకు సమంజషం అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రం సమర్పిస్తున్న రవి

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఉద్యమకారుడు రవి

తీమహబూబ్ నగర్,మార్చి11(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారుడు మహబూబ్ నగర్ డెవలప్మెంట్ ఫోరం చైర్మెన్ మున్నూరు రవి సోమవారం వేశారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు పలు పార్టీలు నామినేషన్ వేశారు. తెలంగాణ ఉద్యమ కారుడు, యం.డి. ఎఫ్ చైర్మెన్ మున్నూరు రవి ఎమ్మెల్సీ అభ్యర్తిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారానే అనేక ప్రజా సమస్యలు నెరువేరుతాయని ప్రజలకు అందుబటులో ఉండే స్థానిక ప్రజా ప్రతినిధుల సమస్యలు మాత్రం ఎవరికీ పట్టలేదన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంక ఇప్పటి వరకు తెలంగాణ ప్రజా ప్రతినిధుల సమస్యలు గాలికి వదిలేసి ఇప్పుడు అన్ని పార్టీలు ఎన్నికల్లో అందరిని ప్రసన్నం చేసుకోవడం ఆశ్చర్యం అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు అండగా ఉండి ప్రజా సమస్యలను నేరెవెర్చేందుకు కృషి చేస్తామని మున్నూరు రవి తెలిపారు..ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ డెవలప్ మెంట్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కేటిదొడ్డి,మార్చి11(ప్రభాత ఉదయం)కేటిదొడ్డి మండలం పాగుంట మండలపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాలకు హాజరై విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థులు డిఇఓ, ఎంఇఓ, హెచ్ఎంగా, ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి మరియు ఉపాధ్యాయురాలు శ్వేత, రాకేష్, రఘు, వివి పారిజాత సూచించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గద్వాల,మార్చి11(ప్రభాత ఉదయం)ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సోమవారం గట్టు పోలీసులు పట్టుకున్నారు. గట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గట్టు మండల పరిధిలో బలిగెరా గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం అందడంతో కానిస్టేబుల్ నాగరాజు మరియు హరి కుమార్ లు పట్టుకోని విచారించగా సరైన పత్రాలు చూపాకపోవడంతో ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు. డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.



# పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేత

గద్వాల,మార్చి12(ప్రభాత ఉదయం)ధరూర్ మండల ఉప్పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా భౌతికశాస్త్రం స్టడీ మెటీరియల్ ను పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్.సాయి సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతిక రసాయన శాస్త్ర పాఠ్యాంశాల నుండి (ఎమ్మెల్యే 2024 ) మినిమం లెర్నింగ్ అకాడమిక్ స్టాండర్డ్స్ గా విద్యార్థులు 40 మార్కులకు కనీసం 20 మార్కులకు పైగా వచ్చే విధంగా మినిమం పాస్ గ్యారంటీ అయ్యేలా ఉన్న విద్యార్థిని విద్యార్థుల కోసం తానే స్వయంగా తయారు చేసిన మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నారాయణ రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు డి.గౌరీశంకర్, పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కొండాపురం ప్రతాప్ పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.